# విమానం ఎగిరిపోయిన ఆకాశం.



మాధురి అట్లా వెక్కి వెక్కి ఏడుస్తుంటే ఒక్క క్షణం ఏమీ దిక్కు తోచలేదు, మధుకు. అసలు ఆమె అంతలా ఏడవగలదని తెలియడం కూడా మధూకు ఇదే మొదటిసారి.

''ఏంటి.... ఏంటి... వాటీజ్ ప్రోబ్లెం...''

కొంతసేపటి తర్వాత మాధురి ముఖాన్ని తన భుజంమీంచి విడదీశాడు. ఆమె కన్నీటితడి భుజంమీద చల్లగా వుంది.

''ఏంటి మాధురీ... ప్రాబ్లమేంటి?''

మాధురి తన ప్రమేయం లేకుండా ఏదో జరగకూడదని జరిగిపోయినంత హడావిడిగా కళ్లను పైటకొంగుతో తుడిచేసుకొంటూ, కళ్లను ఓసారి గట్టిగా మూసీ, తెరిచీ, ముక్కును అటూ ఇటూ కుడిచేతి చూపుడువేలు మధ్య భాగంతో మీటుకుని ఎదురుగా వున్న కిటికీలోంచి బయటకు చూస్తూ నించుంది.

బయట ఆకాశం అప్పటికే ఎర్రబడి పోయింది. ఓ విమానం నిశ్శబ్దంగా ఎగురుతోంది.

మాధురి తమ్ముడైనా సరే ఇంకో మనిషి ముందు అట్లా ఏడ్వాల్సి వచ్చినందుకు బిడియానికి, అవమానానికి మధ్యరకమైన ఓ స్థితిలో అలా కూరుకుపోయి బొమ్మలా వుండిపోయింది.

మధుకు వెంటనే ఏం మాట్లాడాలో తట్టలేదు.

మధుకు చిన్నప్పట్నించీ మాధురి అంటే ఓ ఆదర్శ స్త్రీకింద జమ. అందరు ఆడపిల్లల్లాగా అనవసరమైన సిగ్గులు ఒలకబొయ్యడం, కొత్తవాళ్ల ముందు నర్వస్ ఫీలింగ్స్‌తో మీసమేషాలు లెక్కబెట్టుకొంటూ ఆచి,తూచి మాట్లాడ్డం — ఇట్లాంటివి మాధురి డిక్షనరీలో ఎక్కడా కనిపించవు.

ఎప్పుడూ నవ్వుతూ చుట్టూ ఎందరున్నా అందర్నీ తనతో కలుపుకొని గలగల పారే సెలయేరు మాధురి.

ఆమె ఎప్పుడన్నా మొండి పట్టుపడితే ఇంట్లో వాళ్లే ఏడ్చి మొత్తుకుని సర్దుకుపోయేవాళ్లు తప్పితే మాధురి ఎన్నడూ రాజీ పడి ఎరగదు. కళ్లనీళ్లు పెట్టుకొనీ ఎరుగదు.

అట్లాంటిది ఈ రోజు ఇట్లా జరగడం మధుకు పెద్ద షాక్!

మాధురి వేపు చూశాడు మధు.

ఆమె పొడవాటి ముక్కు మీదా, పావువంతు కనిపిస్తున్న బుగ్గమీద కాషాయరంగు సాయంకాంతి పడుతోంది. ముక్కుపుటాల అదిరిపాటును అదుపు చేసుకోడానికి మధ్య మధ్య ఎగబీలుస్తోంది. ఆమె మనసులో చెలరేగుతున్న అల్లకల్లోలం మధుకు స్పష్టంగా తెలుస్తోంది.

మధు మాధురి దగ్గరిగా వెళ్లాడు.

''ఏ మయ్యింది మధూ?'' అడిగాడు మధు. చిన్నప్పట్నించి వాళ్లిద్దరూ పేర్లు మార్చుకుని పిల్చుకోవడం అలవాటు, మధూను మాధురిగా, మాధురిని మధూగా.

తనను తాను పూర్తిగా సంభాళించుకున్నానన్న నమ్మకం కుదిరాక మాధురి మెల్లిగా పెదవి విప్పింది.

''ఏం లేదురా!.... జస్ట్ ఏవో చిన్ననాటి సంగతులు...అవీ...''

మధు అక్కయ్య కళ్లలోకి సూటిగా చూశాడు. ఆమె చూపులు మటుకు విమానం ఎగిరిపోయిన ఆకాశాన్ని అంటుకుని వున్నాయి.

''ఇట్లా ఒకసారి చూడు...''

''చెప్పు... పర్లేదు...'' చూపులు తిప్పకుండానే అంది మాధురి.

మధు మెల్లగా మాధురి భుజాన్ని పక్కకు తిప్పుతూ ఆమె మొహం తనవేపుకు వచ్చేలా చేశాడు.

మాధురి కళ్లు చిట్లిస్తూ తమ్ముడి వేపు చూసింది.

పెళ్లయ్యాక మాధురి ఎంతో గంభీరంగా మారిపోయిందనుకున్న మధు అభిప్రాయానికి కించిత్తు భంగం కలిగింపచేసింది, మాధురి అలా కళ్లు చిట్లించడం.అలా చూడ్డం మాధురి చిన్నప్పటి అలవాటు. వాళ్లమ్మ ఎన్నిసార్లు చెప్పినా కళ్లు అలా పెట్టొద్దని — వినేది కాదు.

చిన్నగా నవ్వింది మాధురి.

''చెప్పవు గద... నాతో'' అడిగాడు మధు.

''ఏముందిరా... నిజంగానే చిన్నప్పటి సంగతులు గుర్తొంచి ... మనం చిన్నప్పుడు ఆడుకున్నవీ... గొడవలు... అమ్మానాన్నల్తో... ఏంటో కదా ... చిన్నతనమంత గొప్పదీ ఏదీ వుండదేమో ... ఇప్పుడీ బరువులు... బాధ్యతలు...''

''ఇదుగో...నన్ను బుకాయించాలని చూడమాకు... నేనేమీ...''

మధువాక్యం పూర్తికాక ముందే మాధురి హఠాత్తుగా మధు చెవి గట్టిగా మెలిదిప్పి పట్టుకుని ''పద...పదవే మాధురీ...'' అంటూ లాక్కుపోయింది.

మధుకు ఎన్నో ఏళ్ల తర్వాత తన చిన్ననాటి అక్కను చూసిన ఆనందం అచ్చంగా కలిగింది.

....... ........ ...........

''బావగారూ....వస్తానండీ''



రమణా.జీవి

చదువుతున్న పుస్తకం లోంచి తలెత్తి మధు వేపు చూశాడు సూర్యం. విషయం అర్థం కావడానికి అరపావు నిమిషం పట్టింది సూర్యానికి. వెంటనే పుస్తకాన్ని పక్కన బెట్టి గబుక్కున లేచి నిలబడి మధువేపుగా చేయిసాచాడు.

"ఒకె మధూ! విష్యూ హేప్పీ జర్నీ. ఇంటి దగ్గర అందరి అడిగినట్టు చెప్పు. కన్వే మై బెస్ట్ విషెస్ టు ఆల్. అవును ఎలా వెళుతున్నావ్? ఆటో వచ్చిందా?!"

"దేనికి బావగారూ! అలా వాలుగడులేస్తే ఏదో ఒక ఆటో దొరుకుతుంది. లగేజి కూడా పెద్ద ఏంలేదుగా" అన్నాడు మధు, మనసులో తన బావగారి మర్యాదపూర్వకము, సంస్కారవంతము అయిన వ్యక్తిత్వాన్ని మరోమారు ధ్రువపరుచుకుంటూ.

సూర్యం నవ్వుతూ "ఆల్దబెస్ట్ మధూ" అని మధు చెయ్యి గట్టిగా నొక్కి వొదిలేశాడు.

మధువెంట క్రోటన్ మొక్కల మధ్య దారిగుండా మాధురీ, ఆమె కొడుకు ఆరేళ్ల కళ్యాణ్ బయట గేటుదాకా వెళ్లేరు.

గేటు దాటుతున్నప్పుడు తలతప్పి అక్క కళ్లలోకి పరిశీలనగా చూశాడు మధు, అంత క్రితం రోజు ఏడుపు ఛాయలేమైనా కనిపిస్తాయేమోనని.

మాధురి స్వచ్ఛంగా నవ్వుతూ తలవూపింది, కొద్దిగా కుడిచెయ్యి పైకిలేపి.

"అమ్మమ దగ్గరుండి చేయించమని చెప్పు నెక్లెస్. జాగ్రత్త!

అందరినీ అడిగినట్టు చెప్పు.. కుట్టీని మరీ... మరీ..."

"ఆ! అలాగలాగే!" అంటూ కళ్యాణ్‌వేపు వొంగి బుగ్గమీద తడుతూ "వస్తాను కళ్యాణ్" అన్నాడు మధు.

"ఒకే అంకుల్ హేప్పీ జర్నీ" చెయ్యి ముందుకుసాచాడు. కళ్యాణ్.

అపహాసంగా చూసింది మాధురి కొడుకు వేపు.

వీధి చివరినుంచి మధు ఓసారి వెనక్కి తిరిగి చూసి టాటాచెప్పి మలుపు తిరిగాడు.

మాధురి గాఢంగా నిట్టూర్చి వెనుదిరిగింది. రెండు జేబుల్లోకి చేతులు దూర్చి ఇంట్లోకి గంభీరంగా అడుగులేస్తున్న కొడుకు వేపు చూసిన ఆమె కళ్లు కూడా నిట్టూర్చాయి.

......... ......... .........

"ఏమండీ! ఇక బయలు దేరుదామా!..." అని ఒక్క క్షణం ఆగి "నేనూ, కళ్యాణ్ రెడీ" అంది మాధురి. ఆ రెండో మాట నేపథ్యంలో ధ్వనించిన లేశపాటి ఉత్సాహం ఆమె ఎంత అణిచిపెట్టుకున్నా అణిగింది కాదు.

ఓసారి తను కట్టుకున్న కొత్తచీర అంచును సవరదీసుకుంది.

సూర్యం పుస్తకం లోంచి తలెత్తి మాధురి వంక చూశాడు. అయితే ఆ కళ్లలో చూపులేవు. అతని చూపు ఇంకా చేతిలోని పుస్తకాన్ని అంటిపెట్టుకుని వుంది.

పుస్తకాన్ని మూసేసి సూర్యం లేచి నిలబడ్డాడు

"వెహికిల్ కీసేవీ"

మాధురి ఫ్రిజ్ మీదవున్న తాళం చెవులూ, కూలింగ్ గ్లాసెస్ తెచ్చి భర్తకు అందిస్తూ —

"కొత్త చీరె! ఎట్లా వుందండీ" అంది.

ఒక్కక్షణం భార్య వంక చూసి "బావుంది.. మాధురీ" అన్నాడు, సూర్యం సంస్కారవంతంగా నవ్వుతూ. ఆ అనడంలో ఏదో వెలితి మాధురి హృదయాన్ని తాకుతూనే వుంది.

అంతలోనే" పద...పద... మనం వెళ్లడానికి పదిహేను నిమిషాలన్నా పడుతుంది. పిక్చర్ బిగినవుతుంది మళ్లీ" అన్నాడు సూర్యం.

ఆ రోజు ఆదివారం. అప్పుడు సమయం మధ్యాహ్నం ఒకటీ పదిహేను నిమిషాలు. పొద్దున్నించీ మాధురీ, సూర్యం మాట్లాడుకున్నదాన్ని వాక్యాల్లో లెక్క వేస్తే ఇందాకా వాళ్లు మాట్లాడుకున్న దాంతో కలిపి ఎనిమిది వాక్యాలవుతాయి.

......... ...... .....

సూర్యం స్కూటర్ స్టాండు వేసేలోపలే ప్రకాశరావు దంపతులు వచ్చి సాదరంగా 'రండి... రండి" అని సూర్యం వాళ్లను ఆహ్వానించారు.

ప్రకాశరావు సూర్యం వాళ్ల ఆఫీసులో కెమికల్ డివిజన్ ఇన్‌చార్జి. సూర్యం సైంటిఫిక్ ఆఫీసర్. వాళ్లిద్దరూ గత అయిదేళ్లుగా కొలీగ్స్.

ఇంట్లోకి అడుగు పెడుతూనే ఓ సారి టీవీ

వేపు చూశాడు సూర్యం. ఇంకా అడ్వర్‌టైజ్‌మెంట్లు వస్తున్నాయి.

ఆ రోజు టీవీ లో శ్యాంబెనగల్ మండీ సినిమా వుంది. ప్రకాశరావు, సూర్యం ఆ సినిమాని కలిసిచూడాలని అంత క్రితం రోజే నిర్ణయించుకున్నారు. అయితే ప్రకాశరావు పట్టుబట్టడం వల్ల సూర్యంవాళ్లే రావాల్సి వచ్చింది. లేకపోతే సాధారణంగా ప్రకాశరావు వాళ్లే సూర్యం ఇంటికి వచ్చివుండేవాళ్లు. కారణం సూర్యానికి ఎవరిళ్లకూ వెళ్లడం ఇష్టం వుండదు.

ప్రకాశరావు, సూర్యం టీవీ చూడ్డంలో మునిగిపోయారు, మధ్యమధ్య చర్చించుకొంటూ.

కళ్యాణ్, ప్రకాశరావు కొడుకూ, కూతురూ ఇంకో గదిలో ఆటబొమ్మలూ, క్యారెమ్స్ ముందేసుకుని కూచున్నారు.

వంటింట్లో డైనింగ్ టేబిల్ ముందర ప్రకాశరావు భార్య రాణి, మాధురి కూచున్నారు.

"ఏదీ ఓసారి మొన్న నువ్వు చేయించుకున్న నెక్లెస్ చూపించు" అంది మాధురి అంతవరకూ వాళ్లు మాట్లాడుకుంటున్న సంభాషణని తుంచేస్తూ.

రాణి లేచి వెళ్లి నెక్లెస్ మాధురి చేతి కందించింది. మాధురి రెండు నిమిషాల పాటు నెక్లెస్ పరిశీలనగా అటూ ఇటూ తిప్పి చూసింది. తన తమ్ముడు మధుకు తను కాగితం మీద గీసి ఇచ్చిన నెక్లెస్ నమూనాకూ దీనికీ పెద్ద తేడా లేదన్న అభిప్రాయం కలిగాక తేలికపడిన మనసుతో

"బావుంది రాణీ! చాలా... ఇది నాకు చాలా నచ్చింది" అంటూ రాణికి తిరిగి నెక్లెస్ ఇచ్చేసింది మాధురి. రాణి సంతోషంతో వికసించిన మనసుతో అందుకుంది.

తను చేయించుకోబోతున్న నెక్లెస్ చూస్తే రాణి మొహం ఎలా వుంటుందో! అయినా ఇప్పుడిప్పుడే చెప్పకూడదు తను. సర్‌ప్రైజ్ చెయ్యాలి అనుకుంది మాధురి.

అయితే ఈ మొత్తం మాధురి మానసిక తతంగం వెనక భర్త గంభీర స్వభావం వల్ల నానాటికీ అణగిపోతున్న తన సహజస్వభావం.. తమ్మాలంగా విస్తరిస్తున్న శూన్యాన్ని ఏదో ఒక విలువల్తో నింపుకోవాల్సిన తప్పనిసరి తపం... తనకు చిన్నప్పట్నించీ ఏ మాత్రం ఆసక్తిలేని నగా నట్రా లాంటి వస్తువుల్ని జీవితంలో అతి ముఖ్యకేంద్రాలుగా అంగీకరించాల్సి రావడం... వంటి విషాదాలు తనకే తెలీకుండా అనేకం వున్నాయి.

........ ...... .........

ఉదయం ఎనిమిదిన్నర.

మాధురి, కళ్యాణ్ రోడ్డు మీద కాన్వెంట్ వైపుగా నడుస్తున్నారు. మాధురి చెయ్యి కళ్యాణ్ భుజం మీద వుంది.

"మమ్మీ! టుడే ఐ హోప్ టు పే టూ ఫస్ట్ ప్రైస్ ఫర్ డ్రాయింగ్ కాంపిటీషన్"

అలాగే అంది మాధురి. అయితే కళ్యాణ్ పిలిచే 'మమ్మీ' అనే మాట పట్లా, మాట్లాడే ఇంగ్లీషు పట్లా ఇంకా వైముఖ్యం పూర్తిగా పోలేదు. 'అమ్మా' అని పిలవమని ఎన్నోసార్లు చెప్పింది. అయితే కళ్యాణ్‌మీద అంతా వాళ్లనాన్న ప్రభావం.

— సూర్యం గంభీర స్వభావానికి అలవాటుపడో లేక మథనపడి మథనపడి చివరికి కళ్యాణ్ పుట్టాక తన వునికి మొత్తాన్ని కళ్యాణ్ చుట్టూ అల్లింపచేయాలని ప్రయత్నించింది మాధురి. అయితే క్రమక్రమంగా కళ్యాణ్ లోంచి మరో బుల్లి సూర్యం బయటకు రావడం ఆమె ఆశల్ని తుంచేసింది.

స్కూల్ వచ్చేసింది. అక్కడెవరో ఎల్‌కేజి పిల్లాడు వాళ్లమ్మదగ్గర స్కూల్‌కు పోనని మారాం చేస్తున్నాడు. వాళ్లమ్మ బుజ్జగిస్తోంది. మాధురి తలవొంచి కొడుకువేపు చూసింది.

కళ్యాణ్ ఉదాసీనంగా ఆ కుర్రాడివైపు చూస్తున్నాడు. తర్వాత మాధురికి టాటా చెప్పి స్కూల్లోకి హుందాగా అడుగు లేశాడు.

వీడు కనీసం ఏనాడన్నా మారాంచేశాడా వెధవ! అనుకుంది కళ్యాణ్ గురించి మాధురి. ఏనాడూ తనకు బుజ్జగించడానికక్కడా అవకాశం లేకుండా చేశాడు. సరే కానీలే. కనీసం బుద్ధిగా చదువుకుంటున్నాడు. ఎప్పుడూ ఫస్ట్ సెకండు ర్యాంకుల్లో వస్తాడు. పెద్ద ఆఫీసరవుతాడు పెద్దయ్యాక. ఆ తృప్తి చాలదూ తనకి.

వెనుతిరిగింది మాధురి.

.... ...... ..........

సాయంత్రం నాలుగవుతుంది.

కళ్యాణ్ షూసూ, సాక్సు విప్పి స్టాండులో పెట్టి, యూనిఫారం విప్పి హేంగర్‌కి తగిలించి చిన్న టవల్ కట్టుకుని బాత్‌రూంలోకి దూరాడు.

ఈ లోపల మాధురి పకోడీల ప్లేటు, రెండు ఆపిల్ ముక్కలు స్టడీ రూంలోని టీపాయి మీద పెట్టింది.

కళ్యాణ్ స్నానం చేసి వచ్చి లాల్చీ పైజామా వేసుకుని వాళ్లనాన్న కుర్చీపక్కనే వున్న చిన్నకుర్చీలో కూర్చుని టీపాయి మీది పకోడీలు తింటూ హోంవర్క్ చేసుకోవడం మొదలెట్టాడు.

"ఏరా కళ్యాణ్! ఏంటివ్వాళ స్కూలు విశేషాలు"

కాఫీ కలిపి తెచ్చుకుని కళ్యాణ్ ఎదురుగా కూర్చుంది మాధురి.

"నథింగ్ స్పెషల్ మమ్మీ" తలెత్తకుండానే జవాబిచ్చాడు కళ్యాణ్.

కాఫీతాగుతూ దీక్షగా రాసుకుంటున్న కొడుకునున్నటి బుగ్గల వేపు, చక్కటి క్రాపు వేపు చూస్తూ కూచుంది. మాధురి.

కళ్యాణ్ హోం వర్క్ చేసుకున్నంత సేపూ అలా చూస్తూ కూచుంది, మాధురి.

కళ్యాణ్ పెన్సిల్ పక్కన బెట్టి వేళ్లువిరుచుకుంటూ తల ఎత్తి తనవేపే తదేకంగా చూస్తున్న తల్లివేపు చూసి.

'వై మమ్మీ! వై ఆర్యూ స్టేరింగ్ అట్మీ" అన్నాడు.

మాధురి చిన్నగా నవ్వింది అడ్డంగా తల ఊపుతూ.

కళ్యాణ్ గబగబా వచ్చి తల్లి చుట్టూ చేతులేసి అయ్ లవ్‌యూ మమ్మీ అని తల్లిని ముద్దు పెట్టుకున్నాడు.

మాధురి మనసు ఆ మాత్రానికే పులకించింది. 'నాన్నా' అంటూ కళ్యాణ్ తలని తనవేపు హత్తుకుంది.

...... ....... .......

వంటింట్లో చల్లటి మొజాయిక్ నేల మీద

**కుంటిసాకు**

ఆఫీసరు: 'ఏమిటయ్యా ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి? బస్సుగానీ అందలేదా ఏం?' ప్రశ్నించాడు గుమాస్తాని.
గుమాస్తా: 'బస్సు అందింది సార్. కానీ దారిలో ఆక్సిడెంట్ జరిగింది సార్ అందుకే...'

ఆఫీసరు: 'మరయితే నీకు దెబ్బలేమీ తగల్లేదే?' ఆశ్చర్యపోతూ అడిగాడు.
గుమాస్తా: 'నేనొచ్చింది ఆ వెనక బస్సులోనండి. అందుకే లేటయ్యింది'

పడుకుని ఏదో నవల చదవాలని ప్రయత్నిస్తోంది, మాధురి.

ఈ మధ్య నేలమీద పడుకోవడం చాలా ఇష్టంగా వుంది మాధురికి అనడం కంటే సాధారణజీవితంలో ఏదో ఒక వైవిధ్యాన్ని ఆమె మనసు కోరుకుంటోంది అంటే ఎక్కువ సబబుగా వుంటుందేమో.

ఆమె మనసు నవలమీద లగ్నం కావడంలేదు.

అంతలో మెత్తటి స్లిప్పర్స్, చప్పుడు.. గబాలున లేవబోయింది. అయితే ఆ లేచే లోపలే సూర్యం కళ్ల బడింది.

"అరే ఏంటి మాధురి కింద పడుకున్నావ్. క్లైమేట్ కూడా బావులేదు. కోల్డ్ ఆటాక యితే" అన్నాడు సూర్యం.

మామూలుగా ఎప్పుడూ ఆ సమయంలో తండ్రీ కొడుకులు వంటింట్లోకి రారు. స్టడీ రూంలో కూచుని చెస్ ఆడుకుంటుంటారు.

"అబ్బే ఏం లేదండీ! ఊరికే..." అని లేచి లబడింది.

వాటర్ ఫిల్టరేదో పాడయిందన్నావ్ గా! ద్దాం రా కోన్స్ క్లీన్ చెయ్యాలేమో"

ార్యాభర్తలిద్దరూ పది నిమిషాలు వాటర్ బాగుచెయ్యడంలో మునిగిపోయారు. త త సూర్యం వెళ్లి ముందుగదిలో చెస్ బో ందు ఎదురు చూస్తున్న కళ్యాణ్ ఎదురు ూచున్నాడు.

ాధురికి విసుగ్గా వుంది. చదువుతున్న ీ మాత్రం ఆసక్తిగా లేదు. ఏం చెయ్యా చక ముందుగది గుమ్మంలోంచి లోపలికి ంది. తండ్రీ కొడుకులు 'చెస్'లో తాదా చెందివున్నారు.

క నిమిషం అలాగే నిలుచుంది.

కళ్యాణ్ ! ఓసారి ఇలారా!" ఎందుకో డావే పిల్చింది మాధురి.

ాట్ ఫర్ మమ్మీ"

ి దేనికో చెబితే గానిరాడు. ఏదో ఒక రణ వుంటేగానీ కదలరు తండ్రీ కొడు

ట్మీ మమ్మీ" అన్నాడు తలతిప్పి కళ్యా

మ్మీ అన్నానంటే తంతాను రాస్కెల్.

అమ్మా అని పిల్చావరా! మీరంతా కలిసి నన్ను చంపేస్తున్నారు. నాకెదో అయిపోతుంది ఏదో నాడు.. అప్పుడు వుందురు హాయిగా' అని గట్టిగా అరవాలనిపించింది. మాధురికి.

అయితే మౌనంగా అక్కణ్ణించి వచ్చి చేతిలో నవలని గోడకేసి విసిరికొట్టి కింద చల్లటినేల మీద పడుకుంది.

బట్టలిప్పి పడుకుంటే బావుంటుంది. కోల్డ్ తొందరగా ఆటాకవుతుంది అనుకుంది.

........ ........ ..........

ఆ రోజు వొంట్లో బాగులేక కళ్యాణ్ని తీసుకురమ్మని స్కూల్ కి పనమ్మాయిని పంపింది మాధురి. కానీ నిజానికి తనే వెళ్లివుంటే బావుండని వుంది మనసులో. ఎందుకంటే ఆ రోజు శనివారం. కళ్యాణ్ కొత్త సూట్ వేసుకుని పొద్దున స్కూల్లో అందరి పిల్లల మధ్య నడిచి లోపలికి పోతుంటే తనకి రెండు కళ్లూ చాలలేదు. అందుకే సాయంత్రం మళ్లీ తెచ్చేటప్పుడు ఝిగతాపిల్లల్తో కళ్యాణ్ని పోల్చి చూసుకుని ఆనందిద్దామనుకుంది. కానీ ఒకటే వొళ్లు నెప్పులు.తలనొప్పి.


రుచికరమైన 19
రకాలలో లభ్యం
కాగలవు.




ట్లో తయారు చేసినట్లు రుచి. తయారుచేసుకునే శ్రమే లేదు.


అయినా ఈ నెప్పులన్నిటికీ అతీతంగా ఆ మెను వెంటాడుతున్న ఏదో అపహావం.

లేచివెళ్లి బీరువా తీసి మడతలు పెట్టాలని తనకు తానే కల్పించుకున్న నెపంతో చీరల్ని బయటకు తీసి చూసుకుంటూ కూచుంది.

"మ...మ్మీ..." గుమ్మంలోంచి కళ్యాణ్ గొంతు ఉత్సాహంగా వినిపించింది. ఆ పిలుపు తోనే అర్థమయింది. మాధురికి ఏదో విశేష ముందని.

కళ్యాణ్ పరిగెత్తుకుంటూ తల్లిని సమీపించాడు.

"క్లాస్ ఫస్టొచ్చాను... మమ్మీ" కళ్యాణ్ కళ్లు మెరుస్తున్నాయి. పరిగెత్తడం వల్ల గుండెల దగ్గర కొత్త సూట్ ఎగిసి ఎగిసి పడుతోంది.

"మా నాన్నవురా! బంగారు తండ్రీ...' అంటూ గాఢంగా కొడుకుని హత్తుకుంది మాధురి.

"మమ్మీ! వొదులు మమ్మీ! 'సూట్ నలిగిపోతుంది" తల్లి చేతుల్ని విడదీసే ప్రయత్నం చేస్తూ అన్నాడు కళ్యాణ్.

అంతే!

మాధురి కళ్ళు చర్రున పాముపడగల్లా విచ్చుకున్నాయి. ఆమె చెయ్యి విసురుగా లేచి కళ్యాణ్ చెంపను ఛెళ్లుమనిపించింది.

అంతదూరంలో పడ్డాడు.

మాధురి ఆయాసపడుతూ కూచుంది.

"అమ్... మ్మా" అని ఏడుస్తూ లేచివచ్చి తల్లిని చుట్టుకున్నాడు కళ్యాణ్... "సారీ... సారీ..." అంటున్నాడు ఏడుస్తూ.

మాధురికి ఎంత ఆపుకుందామనుకున్నా ఆగని దుఃఖం గొంతులోంచి పొంగుకొచ్చింది. ఆమె దుఃఖంలో ఆమెమీద ఆమెకు కలుగుతున్న సానుభూతి కూడా మిళితమై వుంది.

ఆ గదిలో ఆ తల్లీకొడుకులు అలా ఏడుస్తూ వుంటే—

చెస్ బోర్డు, ఫ్రిజ్, వాటర్ ఫిల్టర్, సోఫా సెట్లు, స్టడీ రూంలోంచి పుస్తకాల దొంతరలు, టీవీ, డైనింగ్ టేబుల్, బీరువాలో చీరలు, సేఫ్టీ అరలో నగలు అన్నీ మౌనంగా వున్నాయి, కిటికీనెనకాల ఆకాశం లాగానే.

**